
కుందన్ భాగ్
భూత్ బంగ్లా
R. వ్యాస పరాశర భట్టర్
రామానుజపురం సుచరిత
www.sucharithafilmuniversity.com

Kundhanbagh bhooth bunglow
(Horror & Entertainment)
By

© **R. Vyasa parashara bhatter**
**Ramanujapuram sucharitha**

dr.vyas.cinema.prapanchamu@gmail.com
risingstar4tomorrow@gmail.com
Cell : 9391285535

First Edition : September 2016

Price : Rs. 100/-
$ 5

DTP
R. Vyas

Cover Design
Sucharitha Film Institute

For Copies
www.sucharithafilmuniversity.com
http://kinige.com/
www.sucharitha-stories.blogspot.in
dr.vyas.cinema.prapanchamu@gmail.com
risingstar4tomorrow@gmail.com

# కుందన్ భాగ్ భూత్ బంగ్లా

అది భాగ్యనగరం నడిబొడ్డు.

అదేనండి హుస్సేన్ సాగర్...

సాగర్ మధ్యలో ప్రపంచములోనే అతి ఎత్తైన

నలభై రెండు అడుగుల ఎత్తు,

మూడువందల యాభై టన్నుల బరువైన బుద్ధ విగ్రహం...

బౌద్ధులంతా జీవితములో ఒక్క సారైనా చూడాలనుకునే

అపురూప ప్రదేశం...

ఈ ప్రదేశానికి ఉత్తరాన సంజీవయ్య పార్క్. తూర్పున ట్యాంక్ బండ్.

దక్షిణాన బిర్లా మందిర్. పశ్చిమాన కుందన్ భాగ్.

హైదరాబాద్ లో కుందన్ భాగ్ మంచి పోష్ ఏరియా.

అదో పెద్ద బంగ్లా. చుట్టూ ప్రహారిగోడ.

ఆవరణలో పెద్ద పెద్ద చెట్లు. పెద్ద గేటు.

వారసత్వంగా వస్తున్న బిల్డింగ్ కావడం వల్ల పాత కాలం బంగ్లాలా ఉంది. సరైన మేంటనెన్సు లేకపోవడం వల్ల కాస్త పాడుబడిన బంగ్లాలా ఉంది.

ఆ బిల్డింగ్ కు ఇరుపైపుల రెండు చిన్న కాలనీ రోడ్లు ఉన్నాయి.

ఆ ప్రక్క ప్లాట్ ఓనర్ ఇల్లు కట్టకపోవడం కారణముగా బిల్డింగ్ ఎడమ ప్రక్కన చిన్న పిల్ల దారి ఏర్పడింది.

ఆ ప్రక్క రోడ్ నుండి ఈ ప్రక్క రోడ్ కి రావాలంటే ఓ పది ఇండ్లు దాటిన తర్వాత ఉన్న లింక్ రోడ్ ద్వారా రావాల్సి ఉండేది. ఒకప్పుడు చాలామంది ఈ బంగ్లా ప్రక్కన ఉన్న చిన్న పిల్ల దారి గుండా వెళ్ళేవారు.
ఎప్పుడు జన సంచారముతో కిట కిట లాడుతుండేది.

కాని ఇప్పుడు రాత్రి అయ్యిందంటే చాలు అటువైపు వెళ్ళడానికి భయపడుతున్నారు. కారణం ఆ బంగ్లాలో దెయ్యాలు తిరుగుతున్నాయని స్థానికులు నమ్మడం. క్రమక్రమంగా ఆ ప్రాంతలో రాత్రే కాదు పగలు కూడా జన సంచారం తగ్గింది.

....

అది తెల్లవారు జాము.
ఒక శాంత్రో కారు డ్రైవర్ సీట్ డోర్ ఆటోమేటిక్ గా ఓపెన్ అయ్యి, మూసుకుంది.
స్టార్ట్ బటన్ నొక్కుకుంది. క్లచ్, యాక్సిలేటర్ వాటంతట అవే నొక్కబడి కారు కదిలింది. స్టీరింగ్ దానంతట అదే తిరుగుతూ...
ఆ బంగ్లా నుండి బయటికి పోయింది.
కొద్ది దూరం వెళ్ళాక అక్కడ ఒక చెత్త గార్బేజి ఉంది.
ఆ గార్బేజి దగ్గర కారు ఆగింది.
ఆ కారులోంచి ఓ చెత్తతో నింపిన ప్లాస్టిక్ బాగ్స్ గాలిలోకి ఎగిరి వచ్చి చెత్తకుండిలో పడ్డాయి...
ఈ మిస్టరీ విడిపోవాలంటే కథలో ముందుకు వెళ్ళవల్సిందే

....

2

నిర్మానుశ్యమైన ఆ ప్రాంతంలో తెల్లటి దుస్తులు ధరించిన మూడు ఆకారాలు కొవ్వొత్తులు పట్టుకొని ఇంటి చూట్టూ తిరుగుతున్నాయి.

కాంపౌండ్ అవతల ఒక వ్యక్తి హుషారుగా పాట పాడుతూ నడుస్తున్నాడు.

పాటలో లీనమై నడుస్తున్న అతను ఒక్క క్షణం షాక్ కి గురి అయ్యాడు.

అకస్మాత్తుగా అతని బుగ్గ మీద ఏదో పడ్డట్టు అనిపించింది. చాలా క్యాజువల్ గా బుగ్గ మీద పడిన దాన్ని చేత్తో తడిమి చూసుకొని, ఆ చేతికి అంటిన రక్తాన్ని చూసి ఒక్కసారిగా ఖంగు తిన్నాడు.

భయంతో తల ఎత్తి పైకి చూశాడు. ఆ చీకటిలో మూడు వికృత ఆకారాల తలలు మాత్రమే కనిపించాయి.

తెల్ల రంగు పూసినట్లు ఆ ముఖాలు. కను గ్రుడ్లు బాగా తెరచి కోపంగా తన వైపు చూస్తున్నాయి.

వారి నాలుకలు బయటకు వచ్చి రక్తం కారుతున్నాయి.

అతనికి చెమటలు పట్టాయి. వెన్నులోనుండి వణుకు మొదలయ్యింది.

అతను ఒక్కసారిగా బిగ్గరగా అరుస్తూ, వేగంగా పరుగెత్తాడు.

....

ఇద్దరు మందు సీసాలతో అటు వైపు వచ్చారు. ప్రక్కనే ఖాళి ప్రదేశములో కూర్చొని పెగ్ వేస్తు ఉన్నారు. సరిగ్గా రాత్రి పన్నెండు గంటలకు బంగ్లాలో లైట్స్ ఆన్ అయ్యాయి. బాల్కనీలో ఎడమ వైపు ఎదో తెల్లటి ఆకారం కనిపించింది.

“అరేయ్ ఆ బిల్డింగ్ బాల్కనీ లో చూడరా  దెయ్యంలా ఉంది.” అన్నాడు బిల్లా, రంగాతో.

"ద... ద... దయ్యమా! ఎక్కడ రా?" భయపడుతూ అన్నాడు రంగ బిల్లాతో.
"అక్కడా" అని బాల్కనీ వైపు చూప బోయి, ఆశ్చర్యానికి గురి అయ్యాడు.
విచిత్రంగా లైట్స్ ఆఫ్ అయ్యాయి.
"తాగింది బాగా ఎక్కినట్టుంది. దయ్యమంటావ్... ఏదిరా..." అన్నాడు రంగా.
"నిజం రా... ఇంతకుముందు లైట్ వెలుతురులో కనిపించింది." భయపడుతూ అన్నాడు బిల్లా.
"ఎక్కడ రా లైట్స్... చూడు... అక్కడంతా చీ...క...టే..." అంటూ నసుగుతూ వెలిగిన లైట్స్ లో ఓ మూల కనబడుతున్న దయ్యాన్ని చూసి వణకడం మొదలెట్టాడు బిల్లా.
"ఒక క్షణం క్రితం బాల్కనీలో ఎడమ వైపు ఉంది. ఇప్పుడు కుడి వైపు ఉంది." అన్నాడు రంగ. అతని గొంతు తడారి పోయింది.
మళ్ళి లైట్స్ ఆఫ్ అయ్యాయి. వెంటనే ఆన్ అయ్యాయి. ఇలా పదే పదే జరగడమే కాకుండా జరిగినప్పుడల్లా దెయ్యం ఒకసారి ఒకవైపు మరొకసారి మరోవైపు కనిపించింది. లైట్స్ ఆఫ్ అయ్యాయి...

ఒక రెండు నిమిషాల వరకు మళ్ళీ వెలగలేదు. భయంతో ఒకర్ని మరొకరు గట్టిగా పట్టుకొని మెల్లిగా మెల్లిగా అడుగులో అడుగు వేసుకుంటూ... గేటు దగ్గరకు చేరుకున్నారు.

గేటు ఊచల్లో నుండి లోపల ఏముందా? అని చూశాడు రంగ.
అంతే జుట్టు విరబోసుకుని ముఖమంతా తెల్లగా, ఎర్రగా ఉన్న కళ్ళ చుట్టూ నల్లటి చారికలతో ఓ వికృత ఆకారం ఎదురుగా వచ్చి ముఖములో ముఖం పెట్టి,

చూస్తూ, జుట్టు పట్టుకొని, ఒరేయ్ అని అరుస్తూ, కుడి చెంప ఎడమ చెంపను ఎడా పెడా వాయించింది.

“అరేయ్ నన్ను లాగరా? దెయ్యం నుండి కాపాడరా...” అంటూ ఆర్త నాదాలు చేశాడు రంగా.

బిల్లా ఎంత లాగిన రంగ బయటికి రాడు.

చివరకు శక్తినంత కూడగట్టుకొని లాగగానే.

రంగ దెయ్యం పట్టునుండి విడుదలై బిల్లాపై పడ్డాడు.

బిల్లా కు నడుము విరిగి నంత పని అయ్యింది.

ఇద్దరు లేచి బ్రతుకు జీవుడా అని భయముతో పరుగెత్తారు.

......

3

**దొం**గతనం చేయడానికి ఏ ఇల్లు బాగుంటుందా అని ఆ కాలనీ తిరుగుతూ పరిశీలిస్తూ ఓ దొంగ ఆ భూత్ బంగ్లా వీధిలోకి ప్రవేశించాడు. పెద్ద జన సంచారం లేదు. చుట్టూ పక్కల ఇండ్ల వారు సాయంత్రం 8 గంటలకే తలుపులు మూసేసుకున్నారు. ఆ రోజు దొంగతనం ఆ బంగ్లాలోనే అనుకున్నాడు అది భూత్ బంగ్లా అని తెలియక.

అప్పుడు సరిగ్గా 12 అయింది. భూత్ బంగ్లాలోని గోడ గడియారం టాంగ్ టాంగ్ మని మోగింది.

ప్రహారి గోడ ప్రక్కన దాక్కున్న దొంగ ఆ బంగ్లాలో లైట్స్ ఆఫ్ అవ్వడం చూసి

లోపలికి చొరబడ్డాడు. డోర్ ఓపెన్ చేయడానికి ఓ డూప్లికేట్ కీ తీసి పెట్టబోయాడు, అంతే షాక్ తగిలి కింద పడ్డాడు. ఇంతలో డోర్ దానంతట అదే తెరుచుకుంది, దొంగ అనుమానంగానే లోపలికి వెళ్ళాడు. టార్చ్ ఆన్ చేశాడు.

హాల్ లో అడుగుల శబ్దం విని అతను కంగారులో దాక్కొని చూశాడు. ఓ అమ్మాయి "హ...హా...హహ " అని నవ్వుతు ఓ రూంలోకి దూరింది.

అతను అనుమానంగా అక్కడికి వెళ్లి చూశాడు, ఎవరు ఉండరు. కాని అతని వెనుకే ఒక రూంలోంచి మరో రూంలోకి ఎవరో వెళ్లినట్టు అనిపించింది. భయంగా తిరిగి చూశాడు.

"అంతా నా భ్రమ, ఎవరు లేరు. ముందు వచ్చిన పని కానిద్దాం.  బీరువా ఎక్కడుందో ఏమో" అని బెడ్ రూం వెతుకుతూ పై అంతస్తు లోపలి వెళ్ళడానికి మెట్లపైకి ఎక్కుతుంటే వెనుక నుండి ఠక్కున శబ్దం అయ్యింది. వెనక్కి తిరిగి చూశాడు. టి.వి. దానంతట అదే ఆన్ అయ్యింది.

"జర్న లిస్ట్ సంతోష్ మృతి, దీనికి కారణం ప్రముఖ వ్యాపార వేత్త, పొలిటిషియన్ అయిన ఫణింద్రపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ హత్యకి నాకు ఎటువంటి సంబంధం లేదు అంటున్న ఫణింద్ర" ఇలా ఆ న్యూస్ దానంతట అదే వచ్చింది.

దొంగ టి.వి. ఆఫ్ చేయడానికి ప్రయత్నించాడు. ఇంతలో టి.వి. దానంతట అదే ఆఫ్ అయ్యింది. ఇంకా ఎక్కువ సేపు ఇక్కడ ఉంటే ప్రమాదం అని వెంటనే దొంగతనం చేసి పారిపోవాలని. టార్చ్ ఆన్ చేసి బెడ్ రూం వెతుక్కుంటూ లోపలికి వెళ్ళాడు. వెళ్ళగానే టార్చ్ ఆఫ్ అయ్యింది...

ముక్కు పుటాలు అదిరిపోయే వాసన వచ్చింది...

వెంటనే కర్చీఫ్ తో ముక్కును మూసాడు. టార్చ్ లైట్ ఆన్ అవ్వడం లేదని అటు

ఇటు కొట్టాడు. టార్చ్ వెలగలేదు కాని తక్కున లైట్స్ ఆన్ అయ్యాయి.

భయంగా వెనక్కి తిరిగి చూశాడు...

అంతే బిగుసుకుపోయాడు...

అక్కడ బెడ్ పై మూడు శవాలు...

కెవ్వు మని కేకలు వేస్తూ బిల్డింగ్ నుండి బయటకు పరుగెత్తాడు...

.....

4

అటుగా వస్తున్నా పెట్రోలింగ్ పోలీస్ లు దొంగ కేకలు విని, అతన్ని పట్టుకున్నారు. డెడ్ బాడీస్ విషయం దొంగ ద్వారా తెలుసుకుంటారు.

భూత్ బంగ్లాలోని బాడీలను పోలీస్ లు ఫోరెన్సిక్ పంపించారు. జనాలు రోజు అక్కడ జరిగే సంఘటనలు గురుంచి చెప్పారు. పోలీస్ లు నోట్ రాసుకున్నారు. బంగ్లాను సీజ్ చేసారు.

***ఫోరెన్సిక్ రిపోర్ట్ లో నెల క్రితమే చనిపోయినట్టు తేలింది.***

ఒక సోషల్ వర్కర్ దహన సంస్కారాలు చేస్తానని వచ్చి డెడ్ బాడీస్ హ్యాండోవర్ చేసుకున్నాడు.

.....

దహన సంస్కారాలు చేస్తానని తీసుకువచ్చిన మూడు మృతదేహాలకు పిండ ప్రదానం చేస్తూ ఉన్నాడు. మూడు ఆకారాలు గాలిలో తిరుగుతూ ఉన్నాయి. ఆ మూడు మ్రుతదేహాలలోని తల్లి మృత దేహానికి పిండం పెట్టగానే 'పక్కనే ఓ చెట్టు మీద ఉన్న కాకిలోకి ఓ పెద్ద ఆకారం చేరి పిండాన్ని తీసుకెళ్ళింది.'
ఆ బ్రాహ్మణుడు అలాగే మంత్రాలూ చదువుతూ ఇంకో పిండం పెట్టగానే ఓ పిల్ల కాకిని ఓ ఆకారం ఆవహించి వచ్చి ఆ పిండాన్ని తిన్నది.

మూడో పిండం పెట్టడానికి మంత్రాలు మొదలు పెట్టగానే పెద్దగా గాలి మొదలయ్యింది. దీపం ఆరి పోయింది...
పటం మీద ఉన్న వ్యక్తి ముఖం కనిపించకుండా పటం మీద పూలు కింద పడ్డాయి... ఆ సోషల్ వర్కర్ కిందపడిన పూలు పటానికి పెట్టాడు. మరొకతను దీపానికి చేతులు అడ్డు పెట్టాడు. మంత్రం చదివి పిండం పెట్టగానే.
అక్కడికి ఆకారం వచ్చింది...
పిండాన్ని కోపంగా చూసింది...
ఆ ఆకారం కళ్ళలోంచి రెండు జ్వాలలు వచ్చి పిండం పేలిపోయ్యింది...
ఆ మెతుకులు వచ్చి వీళ్ళ ముఖాలపై పడి ముఖం ఎర్రగా మారింది.

చేతులతో దులుపుకున్నారు. చేతులు చూసే సరికి ఎర్రగా ఉన్నాయి. అందరు దిగ్భ్రాంతికి గురైయ్యారు. కంగారు కంగారుగా నీళ్ళతో చేతులు కడుక్కున్నారు, కింద చూస్తె ఆ నీరు ఎర్రగా పారుతుంది.

"అమ్మో ఈ ఆత్మ ఏదో బలమైన పగతో రగిలిపోతునట్టుగా ఉంది. అందుకే

మిగత ఇద్దరిలా కాకిని ఆవహించి పిండాన్ని తీసుకోలేదు. ఇక్కడ ఎక్కువసేపు ఉంటె మనకే ప్రమాదం పదండి." అంటూ అక్కడి నుంచి వడివడిగా అడుగులు వేస్తు వెళ్ళిపోయారు.
ఆ పిండం తినని ఆత్మ... ప్రేమ...

పటం గాలిలో ఎగురుతూ బంగ్లాలోకి వెళ్లి హాల్ లో గోడకి టప్పుక్కన పట్టుకుంటుంది. మొలలు రింగ్ లోంచి సప్పు,సప్పు మని దిగాయి.
మసక మసకగా కనిపిస్తున్న ఆ ఫోటోలోంచి ఓ వికృత ఆకారం బయటికి వచ్చి వికృతంగా నవ్వింది.

అంతే గాలి వేగంగా పెన్నుక్కి రప్పున వచ్చింది. ఇంటికి ఉన్న అన్ని డోర్స్, విండోస్ మూసుకున్నాయి. మెయిన్ డోర్, గేటు మూసుకున్నాయి. తాళం పడింది. ఇలా మూసుకున్న ఆ సౌండ్ బంగ్లాలో రిసౌండ్ వచ్చింది.

**<u>ఆ బిల్డింగ్ కి భూత్ బంగ్లా గా పేరు వచ్చింది</u>**

......

5

**అ**ది ఫణింద్ర బంగ్లా...

ఆ ఏరియా లోనే అతి ఖరీదైన... విలాసవంమైన బంగ్లా...
లాన్ లో మస్తాన్ అండ్ టీం ఫణీంద్ర గురుంచి ఎదురుచూస్తున్నారు.

“అసలే కన్జూస్ గాడు. సరిగ్గా డబ్బులు ఇస్తాడంటావా?” అనుమానంగా అన్నాడు సంజు.

“చివరిగా వాడు కత్తితో పొడిచాడుగా. నాకు వాటా అంటాడా ఏంటి? కక్కుర్తి వెధవ” పెదవి విరుస్తూ అన్నాడు జావేద్.

“మన డబ్బు మనకు మర్యాదగా ఇవ్వకపోతే, ఈ హత్య ఫణీంద్ర చేసాడని దానికి మనం సాక్ష్యమని చెప్పి, పోలీసులకు పట్టిద్దాం.” కసిగా అన్నాడు మస్తాన్.

“నీలాగే మొన్న ఒకడు చేయబోయి ఎన్కౌంటర్ అయ్యాడు. మీకు ఆ విషయం తెలియదా?” అంటూ డేవిడ్ ఫ్లాష్ బ్యాక్ చెప్పడం మొదలు పెట్టాడు.

*****

ఒక అనుచరుడు వచ్చి ఫణింద్రని డబ్బులు అడిగాడు.

“మర్డర్ కదా బాస్ కనీసం ఈ సరైన ఓ లక్ష ఇవ్వండి బాస్” అన్నాడు అనుచరుడు.

“నువ్వు అడిగినంత ఇవ్వడం కుదరదు... పడేసినంత తీసుకో, నోర్మూసుకొని వెళ్లిపో” కఠినంగా అన్నాడు ఫణింద్ర.

“అలాగయితే నేను పోలీస్ లకు అప్రూవర్ గా మారి నీ బండారం బయట పెడతాను.” బెదిరించినట్టుగా అన్నాడు అనుచరుడు.

“అలాగా! వెయిట్. (మొబైల్ లో ఓ నెంబర్ డయల్ చేసి) హలో... ఎన్కౌంటర్ మల్లేష్ యాదవ్ యేనా?” అడిగాడు ఫణింద్ర.

“ఎస్ ప్లీజ్...” అవతలి వైపు నుండి వినపడింది.

“ఫణీంద్ర హియర్. మీరు వెతుకున్న స్మగ్లింగ్ చేసే డ్రైవర్ ను మా మనుషులు

పట్టుకున్నారు. అర్జెంట్ గా వచ్చి పట్టుకెళ్ళి, ఎన్కౌంటర్ చెయ్యండి. ఒకేనా..."
కపటంగా అన్నాడు ఫణీంద్ర.

అనుచరుడు పారిపోబోయాడు మిగితా అనుచరులు పట్టుకున్నారు. మల్లేష్ యాదవ్ కానిస్టేబుల్స్ తో అక్కడికి చేరుకున్నాడు.

"మీరు వెతుకుతున్న స్మగ్లర్ ఇతనే" అని కపటంగా చూస్తూ అనుచరిడి వైపు వేలు చూపించాడు ఫణింద్ర.

"నడువు రా నడువు... ఈ రోజు నీకు మూడిందిరా" క్రూరంగా చూస్తూ అన్నాడు మల్లేష్ యాదవ్.

"మోసం... దగా..." అంటూ అనుచరుడు ఉక్రోశంగా అరిచాడు.

అయిన పోలీస్ లు లాక్కెల్తూ ఉన్నారు.

ఇక లాభం లేదని తెలుసుకున్న అనుచరుడు పోలీస్ లను వదిలించుకొని వచ్చి.

"సార్ మీ కాళ్ళు పట్టుకుంటాను నన్ను వదిలేయండి. సార్!" ఫణీంద్ర కాళ్ళు పట్టుకొని, ప్రాణ భయంతో బ్రతిమిలాడాడు.

"ఒక్కసారి కాటు వేయడానికి పాము పడగ ఎత్తింది అంటే మరో సారైనా కాటు వేయకుండ ఊరుకోదు. అందుకే దానిని చంపెయ్యాలి అంతే. శత్రు శేషం ఋణ శేషం మంచిది కాదు. నిన్ను అంతే" అనుచరుడిని వదిలించుకోడానికి కాలితో తంతూ కర్కశంగా అన్నాడు ఫణింద్ర.

ఫణీంద్ర తన్నిన తన్నుకు, ఎగిరి కొంత దూరంలో వెల్లకిలా పడ్డాడు. పోలీస్ లు వచ్చి బలవంతంగ అనుచరుడిని ఈడ్చుకెళ్ళారు.

"నీ కష్టం నీ కిష్టమైన వారి కంఠానికి మణిహారమై ఉంది. ఇంటికెళ్ళి చూసుకో''
మల్లేష్ యాదవ్ కు కన్ను గీటుతూ అన్నాడు ఫణింద్ర.

"మీరిలా పనులు చెప్పుతుండాలే. నా రంగి వల్లంతా బంగారంతో నిండాలా. రేపు

పేపర్లో వీడి ఎన్కౌంటర్ వార్త వచ్చింది చూస్కో..." అంటూ వెకిలిగా నవ్వాడు మల్లేష్ యాదవ్.

అక్కడే ఉన్న డేవిడ్ పోలీస్ లతో అనుచరుడిని ఎలా ఎన్కౌంటర్ చేయించాడో చూశాడు.

*****

6

అలా జరిగిన విషయం చెప్పడం డేవిడ్ ముగిస్తుండాగానే...

ఒక అనుచరుడు వచ్చి వీళ్ళ నలుగురిని వరండా లోనికి పిలిచాడు.

నలుగురు వెళ్ళారు. వాళ్ళ ఎదురుగా ఉన్న చిన్న టేబుల్ పై.

"ఇదిగో 3 లక్షలు..." అంటూ నోట్ల కట్టలు విసిరాడు ఫణీంద్ర.

"ఇది పెద్ద డీల్. రిస్క్ ఎక్కువ తీసుకున్నాం. మీరు ఒప్పుకున్నట్లు 20 లక్షల్లో 5 లక్షలు అడ్వాన్సు ఇచ్చారు. ఇప్పుడు 3 లక్షలు ఇచ్చారు. మిగతా పన్నెండు లక్షలు ఇవ్వండి సార్." రిక్వెస్ట్ గా అడిగాడు సంజు.

"పన్నెండు గిన్నెండు అన్నావంటే పళ్ళు రాల కొడతాను. జాగ్రత్త... నోరు మూసుకొని వెళ్ళండి. లేకపోతే మల్లేష్ యాదవ్ ని పిలుస్తాను."అన్నాడు ఫణీంద్ర కర్కశంగా.

"వద్దులే బాస్. నీ మోచేతి నీళ్ళు త్రాగి బతికేటోల్లం. మీరేది ఇస్తే అదే మాకు మహా భాగ్యం." అంటూ ఫ్రెండ్స్ వైపు తిరిగి... "నడవరా" అంటూ వాళ్ళను నెట్టుకుంటూ వెళ్తూ ఉన్నాడు డేవిడ్.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kundan+Bhag+Bhoot+Bangla**

* * *